# ప్రభువైన యేసు మన కానుకలవైపు చూచినప్పుడు

## మార్కు 12:41-44; లూకా 21:1-4, పరిశీలన

బైబిలు వచనాలలో ఆరవవంతు ఒక విధంగా "ఇచ్చుట" అనే అంశానికి సంబంధించినదని ఎవ్వరో అన్నారు.[1] ఇది నిజమో కాదో నాకు తెలియదు, కాని బైబిలు ఈ అంశంపై ఎక్కువగా చర్చించిందనే విషయం నాకు తెలుసు. "పుచ్చుకొనుటకంటె యిచ్చుట ధన్యత" అని స్వయంగా ప్రభువైన యేసు తెలియజేశారు (అపొ. 20:35). "క్రీస్తు మిమ్మును ప్రేమించి" (2 కొరింథీ. 9:7); "...మనకొరకు తన్నుతానే దేవునికి అర్పణగాను బలిగాను అప్పగించుకొనెను" (ఎఫెసీ. 5:2ఎ). "మనమేమి పొందుతామో దానితో మనం బ్రదుకుతాము, మనమేమి యిస్తామో దానివలన జీవితాన్ని నిర్మిస్తాము" – అని Winston Churchill అన్నాడు.[2]

ఇచ్చుట మీద మాట్లాడడానికి దేవుడు వెనుకాడలేదు; కాని కొన్నిసార్లు సువార్తికులు వెనుకాడతారు. ఇచ్చుట మీద ప్రసంగాలు మనకు ప్రియమైన వాటి జాబితాలో ఉండవు. ఇచ్చుటమీద ప్రసంగం నిన్ను అసౌకర్యంలో ముంచివేస్తే, తనకు కలిగిన సమస్తాన్ని యిచ్చిన విధవరాలిని గూర్చిన పఠనానికి నీవు సిద్ధపడియుండు.

### దేవాలయంలో కానుకలవైపు యేసు చూచారు

ప్రభువైన యేసు చనిపోకముందటి మంగళవారం చాలా అలసటతోకూడిన దినమై యుంది. దినమంతయు ప్రభువు తన శత్రువులతో వాగ్యుద్ధంలో మునిగియున్నారు. వారు ఆయనను చిక్కించుకోవాలని తమ ప్రయత్నాలు మానక చేస్తునేయున్నారు.

మన కథ ఆరంభమయ్యేసరికి, క్రీస్తు స్త్రీల ప్రాంగణములోనికి చేరుకున్నారు. అక్కడ దేవాలయపు కానుకలపెట్టె ఉంది (మార్కు 12:41).[3] దేవాలయంలోని ఈ స్థలమందు ఆయన గతంలో బోధించారు (యోహాను 8:20). బూర ఆకారంలో[4] చేయబడిన పదమూడు "పెట్టెలు" ఈ ప్రాంగణంలో ఉంచబడినట్టు Edersheim అన్నాడు.[5] వాటిలో ప్రతిదీ హెబ్రీ అక్షరమాలలో ఒక అక్షరముతో గుర్తించబడుతుంది. వాటిలో వేయబడే సొమ్ము దేవాలయ సంబంధమైన ఒక్కొక్క పనికి ఉపయోగింపబడుతుంది. ఇవి స్వేచ్ఛార్పణలకు సంబంధించినవి. పండుగ దినములవంటి ప్రత్యేకమైన దినములలో, అనేకులు తమ స్వేచ్ఛార్పణలు చెల్లించడానికి వస్తారు.

ప్రభువైన యేసు "కానుక పెట్టెయెదుట" కూర్చున్నారు (మార్కు 12:41ఎ). కొంతసేపు ఆయన ఒంటరిగా ఉన్నట్టున్నారు.[6] ఆ విరామం ఆయనకు రుచించినట్టుందంటే సందేహం లేదు. ఆయన "కన్నులెత్తి పారజూచారు" (లూకా 21:1ఎ).

"కానుక పెట్టెలో తమ కానుకలను వేయుచున్న ధనవంతులను ఆయన పార జూచెను." "జనసమూహము ఆ కానుకపెట్టెలో డబ్బులు వేయుట చూచుచుండెను" (మార్కు 12:41బి). జనులు ఏమి యిస్తున్నారో?[7] ఆ సంగతిని ఆయన చూచారు. నాకుడి వైపున, ఎడమవైపున ఉన్నవారి ముచ్చట ప్రక్కనుంచి, నా కుడిచేయి చేసేది నా ఎడమ చేతికి తెలియకూడదని నేను యిచ్చే సమయంలో ఆలోచిస్తుంటాను.[8] నేను ఎంత యిస్తాను అనేది విశ్వంలోని మర్మాలలో ఒకటిలా, నా తలవెంట్రుకల సంఖ్యలా ఉండాలనేది నా తలంపు.[9] అయినా, "ఎవరు ఎంత యిచ్చేది" ప్రభువు గమనిస్తున్నట్టు లేఖనం అంటుంది.

"వేయుట" అనే తర్జుమా చేయబడిన గ్రీకు పదాన్ని "త్రోయుట" అని కూడా తర్జుమా చేయవచ్చు, కానుకల పెట్టెలోనికి డబ్బులు వేయుచుండిరి అని KJV తర్జుమా చేస్తుంది. "మనుష్యులకు కనబడవలెననియిచ్చే కానుకల విషయమై" ప్రభువు యింతకు ముందు హెచ్చరించారు (మత్తయి 6:2 చూడు). ఆ ప్రజలు కానుకలు వేయునప్పుడు అందరు తమ చుట్టు ఉండేలా చేయుటకు వారు బాగా ఎరిగియున్నారు.[10]

"ధనవంతులైనవారనేకులు అందులో విశేషముగా సొమ్ము వేయు"టను ప్రభువు చూచారు (మార్కు 12:41సి). అందులో ఏ లోపము లేదు. కొంచెముగా విత్తువాడు కొంచెముగా పంట కోయును, విస్తారముగా విత్తువాడు విస్తారముగా పంటకోయునని పౌలు అన్నాడు (2 కొరింథీ. 9:6).

అటు పిమ్మట ప్రభువు ఈ విశేషమైన దృశ్యాన్ని చూచారు: "ఒక బీద విధవరాలు వచ్చి రెండు కాసులువేయగా" (మార్కు 12:42). విధవరాళ్లు సమాజంలో బహు దైన్యమైన స్థితిలో ఉంటారు; నిస్సహాయులుగా కన్పిస్తారు. విధవరాండ్ర కాపుదలకు వారి భద్రతకు దేవుడు ప్రత్యేకమైన చట్టాలను నియమించాడు (నిర్గమ. 22:22; ద్వితీయో. 24:19–21; 26:12, 13; 27:19లను చూడు).[11] విధవరాండ్రలో ఎక్కువమంది పేదలై యుంటారు; ఈ కథలోని విధవరాలు "పేదదని" మార్కు, లూకాలు చిత్రించారు. ఆమె పేదలలో నిరుపేదయై యుండవచ్చు.

క్రీస్తు గమనించుతూ ఉండగా, ఆ విధవరాలు "రెండు కాసులు" మాత్రమే వేసింది. అవి రెండు రాగి నాణెములు. "విధవరాలి కాసులు" అన్న ఈ కథ ఎల్లప్పుడూ అసంఖ్యాకులగు మనుష్యుల మనస్సుల్లో మెదులుతుంది.

చిన్న రాగి నాణ్యాలు లేక "కాసులు" అని తర్జుమా చేయబడిన గ్రీకు మూలము lepta, దానికి బహువచనం lepton. lepton అనేది యూదుల చిన్న రాగి నాణెం. lepta అనే మాటకు అర్థం పలుచని, చిన్న లేక సున్నితమైన–అని క్రొత్త నిబంధనలో ప్రస్తావించబడిన యూదుల నాణెం యిది ఒక్కటే. రెండు కాసులు కలిసి "ఒక సెంటుకు సమానం." "సెంటు" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం quadrant, చిన్న రోమా నాణెం. క్వాడ్రంట్ అనేది దేనారంలో అరవై నాల్గవ వంతు.[12] దేనారం ఒక సామాన్యుని దిన కూలి (మత్తయి 20:2). మీ ప్రాంతంలో ఒక సామాన్యుని దిన కూలిని 32తో భాగించితే ఎంతో అంత రెండు కాసులు అంటే,[13] తాను సంపాదించే ఆ కూలితో సామాన్యుడైన కూలివాడు బ్రదకడం కష్టంగా ఉంటుందని జ్ఞాపకముంచుకో.[14] ఒక

సామాన్యుని దిన కూలిలో బహు అల్పమైన భాగమే ఆ విధవరాలియొద్ద ఉంది.

క్రీస్తు ఆ స్త్రీని గమనిస్తుండగా, "నా అనుచరులు దీన్ని చూడాలని" ఆయన కోరుకొని యుండవచ్చు.[15] ఆయన తన శిష్యులను తన వద్దకు పిలిచారు (మార్కు 12:43ఎ) "–కానుక పెట్టెలో డబ్బులు వేసిన వారందరికంటె ఈ బీద విధవరాలు ఎక్కువ వేసెనని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" అని ప్రభువు వారితో చెప్పారు (మార్కు 12:43బి). తక్కిన వారు యిచ్చిన దానంతటిని కలిపిన మొత్తంకంటె ఈ పేద విధవరాలు ఎక్కువగా యిచ్చిందని గ్రీకు అంటుందట.[16] మనుష్యుల దృష్టిలో ఆమె కానుక అల్పమైనది; కాని దేవుని దృష్టిలో, అది విలువకట్టలేనిది. ప్రభువు దృష్టిలో, ఆమె చిన్న కానుక రత్నముల కంటెను మిక్కిలి వెలగలదైయుంది.

ఆ విధవరాలు కేవలం కొంచెమే యిచ్చియుండవచ్చు, కాని "నిరాడంబరమైన ఆమె దాతృత్వము", దాదాపు రెండువేల సంవత్సరాలుగా త్యాగ పూరితమైన దాతృత్వాన్ని ప్రోత్సహించింది. "ఆ విధవరాలి కాసులు యెరూషలేములోనికి First National Bankలో డిపాజిట్ చేసి యున్నట్టయితే, ఆరు నెలలకు ఒకసారి నాలుగు శాతం వడ్డీవచ్చే రేటులో, ఆ డబ్బు $4,800,000,000,000,000,000,000 [అంటే. 48 ప్రక్కన 20 సున్నాలు పెడితే ఎంతో, అంతైయుండేదని ఒక వ్యక్తి అంచనా వేశాడు]."![17] ఆ అంకెలను నేను చెక్ చేయ పూనుకోలేదు–కాని ఆ విధవరాలి మాదిరి లక్షలకొలది కాదు, కోట్లకొలది రూపాయల ధనాన్ని యిచ్చేలా ప్రోత్సహించింది. Burton Coffman చాల సంవత్సరాల క్రిందట ఒక ఉదాహరణను సూచించాడు:

> లిబర్టీ స్టాట్యూ నిర్మాణానికి సంబంధించిన పనికి వలసవచ్చిన పేదల మధ్య ధనాన్ని సేకరించే పనిలో న్యూయార్క్ మహానగరం పాల్గొంది. ఒక పేదరాలు తన పడకను $13.00 డాలర్లకు అమ్మి ఆ సొమ్మును దానం చేసేవరకు ఆ పని చాలా మందకొడిగా జరిగింది. ఆ ఉదాహరణచే ప్రేరేపించబడి ప్రజలు బహు జోరుగా స్పందించారు. త్వరలోనే అవసరమైన దానికంటె ఎక్కువ డబ్బు సమకూడింది. అదే విధంగా ఈ భాగంలోని పేదరాలు అనేక సంఘ కట్టడాల నిర్మాణాలను, లోకమంతటిలో అనేక బడ్జెట్టులను ప్రభావితంచేసింది.[18]

"వారందరు తమకు కలిగిన సమృద్ధిలో నుండి వేసిరిగాని, యీమె తన లేమిలో తనకు కలిగిన దంతయు, అనగా తన జీవనమంతయు వేసెనని [ప్రభువు] చెప్పెను" (మార్కు 12:44). ఇవ్వబడిన కానుకను మనుష్యులు చూస్తారు; కానుక యిచ్చిన తరువాత మిగిలినదేమో దానిని దేవుడు చూస్తారు. ధనవంతుల కానుక వారికి ఏ లోటు కలిగించదు; ఆ విధవరాలు తనకు ఏమీ మిగుల్చుకోకుండా కానుకనిచ్చింది. "నేను యివ్వగలిగినదంతా విధవరాలి కాసు మాత్రమే" యని అప్పుడప్పుడు వింటూ ఉంటాం. కాని నీకు కలిగినదంతయు యివ్వకపోతే మాత్రం "విధవరాలి కాసు" అని అనకు. నీకు ఏదైనా మిగిలియుంటే, నీ కానుక ఆ విధవరాలి కానుకకు సాటికాదు.

ఆ స్త్రీ [విధవరాలి] తీర్మానం జ్ఞానయుక్త మయ్యిందో కాదో అనే దానిమీద మనుష్యులు వాదించారు. నీవు గాని నేను గాని ఆమెను ఆపడానికి ప్రయత్నించవచ్చు: "నీవు బహు ఎక్కువగా యిస్తున్నావ్! దేవాలయ సంబంధమైన పనులకు యిచ్చి ఆకలికి చచ్చేలా

దేవుడు ఎదురు చూడడం లేదు! ఇచ్చే నీ మనస్సును ఆయన అభినందిస్తాడు, కాని అందులో కొంతభాగం నీకొరకు ఉంచుకో అని ఎవరైనా అనవచ్చు!" అయితే, ప్రభువు ఆమె ప్రేమ కానుకను మెచ్చుకున్నారు. ఒకటి మాత్రం నిశ్చయం: మరు దినాన తన అవసరతలను దేవుడు తీర్చునని ఆ పేద విధవరాలు నమ్మికయుంచుతుంది (మత్తయి 6:33).[19]

హృదయాన్ని కదిలించే ఈ కథనుండి మనం అనేకమైన పాఠాలను నేర్చుకోవచ్చు:[20]

- పేదలైనా, ధనికులైనా మధ్య తరగతివారైనా, అందరు యివ్వవలసిందే.
- మనం చూచేదానికంటె వ్యత్యాసంగా దేవుడు మన కానుకలను చూస్తాడు.
- మన కానుకలు త్యాగపూరితమై యుండాలి.
- మన కానుకలు బంగారమునందు గాక దేవునియందలి నమ్మికను ప్రదర్శించేవై యుండాలి.

ఏదియెలాగున్నా, ఆనాడు ఆ విధవరాలిని కనిపెట్టి చూచిన ప్రభువు నేడు మన కానుకలను సయితం కనిపెట్టి చూస్తున్నారు అనే ఒక్క విషయాన్ని నేను నొక్కి చెప్ప బూనుకున్నాను.

## యేసు మన కానుకల వైపు యింకను చూస్తున్నారు

దేవుడు సమస్తమును చూచువాడని, ఆయన సర్వశక్తుడని, సర్వజ్ఞుడని అనేక లేఖన భాగాలు మనకు తెలుపుతున్నాయి:

> ...యెహోవా కనుదృష్టి లోకమందంతట సంచారము చేయుచున్నది... (2 దినవృ. 16:9ఎ).
>
> ....నరుని మార్గములను యెహోవా యెరుగును వాని నడతలన్నిటిని ఆయన గుర్తించును (సామెతలు 5:21).
>
> యెహోవా కన్నులు ప్రతి స్థలముమీద నుండును చెడ్డవారిని మంచివారిని అవి చూచుచుండును (సామెతలు 15:3).
>
> మరియు ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు, మనమెవనికి లెక్క యొప్పచెప్పవలసియున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగులేక తేటగా ఉన్నది (హెబ్రీ. 4:13).

దేవుడు మన కానుకలను చూచే విషయంలో, అది అంతే అయ్యుండాలో లేదో ఆయన ఎరుగుతాడు. అననీయ సప్పీరాల వేషధారణతో కూడిన యిచ్చుటను ఆయన చూచి, విచారించాడు (అపో. 5:1-11). త్యాగపూరితమైన మాసిదోనియుల కానుకలను ఆయన చూచాడు, ఆయన వారియందు ఆనందించాడు (2 కొరింథీ. 8:1-5). పౌలు యిలా రాశాడు,

> కొంచెముగా విత్తువాడు కొంచెముగా పంటకోయును, సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంటకోయును అని యీ విషయమై చెప్పవచ్చును. సణుగుకొనకయు బలవంతముగా కాకయు ప్రతివాడును తన హృదయములో నిశ్చయించికొనిన ప్రకారము ఇయ్యవలెను, దేవుడు ఉత్సాహముగా ఇచ్చువారిని ప్రేమించును (2 కొరింథీ. 9:6-7).

దేవాలయములో రెండువేల సంవత్సరాలకు ముందు ప్రభువు కానుకలను పరిశీలించి చూచారు, "మన కానుకలను నేడు చూస్తూ ఆయన పరలోకమందు ఆశీనులై యున్నారు."[21] కానుకల విషయంలో సహాయం చేసే ఒక సువార్తికుని గూర్చి నేను చదివాను. అతడు కానుకలువేసేవారివైపు చూస్తు ఉంటాడట.[22] కానుకలు పోగుచేయబడునంతలో, అనేకులు దానిని యిష్టపడలేదు, కొందరైతే కోపగించుకొన్నారు. అయితే ఆ సువార్తికుడు ప్రసంగవేదిక దగ్గరకు వెళ్లి "ఇది మీలో కొందరిని బాధించింది ఎందుకంటె నేను మీ కానుకలను పరీక్షించాను గనుక, నీవు యిచ్చే ప్రతిసారి ప్రభువు మీ కానుకలను పరీక్షిస్తున్నారని మీరెరుగుదురా? ఆయన ఆలా చేసినప్పుడు, ఆయన ఏమి చూస్తారు? ఆయన ఆనందించునా లేక ఆయన దుఃఖించునా?" అని అన్నాడట.

మన కానుకల విషయంలో క్రీస్తు చూచేదేమి? ఈ ప్రశ్నకు నీ పక్షంగా నేను బదులుచెప్పలేను, లేదా నీవు నా పక్షంగా బదులివ్వలేవు. నీవు యిచ్చే దానితో మాత్రమే కాదు, నీవు యిచ్చేది ఎంత మాత్రము అనే దానిలో కూడా ప్రభువు అక్కర గలవారై యున్నట్టు మనం చదివిన భాగం చెప్తుతుంది. ఆయన కేవలం యిచ్చేదానిని (కానుకను) మాత్రమే గాక యిచ్చే వ్యక్తిని కూడా ఆయన చూస్తుంటారు. మనం యిచ్చేటప్పుడు మనం యింకా ఎంత ఉంచుకున్నామో అనే విషయం కూడా ఆయన పట్టించుకొని చూస్తారు.

నేను యిచ్చేటప్పుడు, అందులో ఏదైనా త్యాగముందా? యివ్వడంలో నేను ఏదైనా వదులుకొనేది ఉందా? ఏ విలాసాలైనా? ఏ సౌఖ్యాలైనా వదులుకొని యిస్తున్నానా? తన కున్నదంతయు యిచ్చిన ఆ పేద విధవరాలి కానుకల ఎదుట నా కానుకలు తేలిపోతున్నాయి.

వారి సర్వాన్ని యిచ్చిన కొందరిని మనమెరుగుదుము:[23] తమ అవసరాలను వదులుకుని పిల్లలకు కావలసిన దానిని అమర్చే తల్లులు,[24] యితరుల కొరకు తమ జీవితాలను సమర్పించుకున్న స్త్రీ పురుషులు,[25] సువార్త యితరులకు కొనిపోడానికి సమస్త సౌఖ్యాలను వదులుకున్న మిషినెరీలు లేకపోలేదు. "విధవరాలి కాసులు" "నేను ఏమి ఇచ్చాను?" అన్న సందిగ్ధాన్ని కలిగిస్తుంది.

Paul Fryhling యిలా రాశాడు,

> తాను ఏమియిచ్చింది, ఎలా యిచ్చిందనే విషయం ఎవరైనా చూచి ఉంటారా అనే సంగతి ఆ పేద విధవరాలికి ఎన్నడే తెలిసియుండదనేది నిస్సందేహం. ఆమె తన జీవితమంత బ్రదికింది, ఆమె మహిమలో ప్రవేశించగా, దేవుని కుమారునిచే, స్వయంగా ఆహ్వానించబడి తన పేదరికపు రాగిని నిత్యత్వపు పసిడిగా ఆయన మార్పుచేసి ముద్దుపెట్టు కొన్నప్పుడు మాత్రమే ఆమె ఆ విషయం తెలిసికొనే వీలుంటుంది.[26]

## ముగింపు

ప్రభువుకు సమస్తం సమర్పించడమనేది, మనలను మొదట ప్రభువుకు సమర్పించుకొనడంతో ఆరంభమౌతుంది. మాసిదోనియుల త్యాగపూరితమైన కానుకలను గూర్చి పౌలు ప్రశంసించినప్పుడు “మొదట ప్రభువునకును … తమ్మును తామే అప్పగించుకొనిరి” అని తెలిపాడు (2 కొరింథీ. 8:5). ప్రేమలో, విశ్వాసములో, విధేయతలో నిన్ను నీవు ప్రభువునకు అర్పించుకొనక పోయినట్టయితే, ఈ పేద విధవరాలి మాదిరిచే ప్రేరేపించబడు. ఆమె చేసినదానికి ఏ త్యాగమూ సాటికాదు. మనం కొన్నిసార్లు పాడే పాటలోని మాటలను ఆలోచించు.

నా సమస్తము, నా సమస్తము,
నా సురక్షకా నీకిత్తు, నా సమస్తము
యేసు నేను నీకర్పింతు
దోసిలొగ్గి మ్రొక్కెదన్.[27]

సమస్తము సమర్పించుతూ, నేడే ఆయన వద్దకురా![28]

## నోట్సు

“యేసు నేను నీకర్పింతు” అనే ఆహ్వానపు మాటతో దీన్ని ముగించు.

---

సూచనలు

[1]ఈ రచనలన్నిటిలో కానుకల సమర్పణ అనే సంగతి కన్పిస్తుందని కాదు … [2]Churchill, prime minister of Great Britain during World War IIకు గొప్ప వ్యక్తి అనే పేరుండేది. [3]కానుకలపెట్టె స్త్రీల ప్రాంగణంలో ఉందని అనేకమంది పండితులు నమ్ముతారు. [4]ప్రతి పాత్రకు అడుగు భాగం వెడల్పుగా ఉంటుందని నా గ్రహింపు. అడుగు భాగంనుండి పై భాగం వరకు క్రమముగా చిన్నదిగా చేయబడుతూ ఉంటుంది. పై భాగమున ఉన్న రంధ్రము గుండా కాసులు వేయబడును. [5]Alfred Edersheim, *The Life and Times of Jesus the Messiah*, New Updated Version (Peabody, Mass.: Hendrickson Publishers, 1993), 741. ఉదాహరణకు 2 రాజు. 12:9 చూడు. [6]ఆయన శిష్యులను తన యొద్దకు పిలిచెను (మార్కు 12:43). [7]ఈ వచనమునకు ముందు తరువాతి వచనాలను వక్రోక్తి కలిగినవి అంటారు. [8]మత్తయి 6:3 చూడు. వివరాలకు “క్రీస్తు జీవితం, 2” చూడు. [9]ఇది మత్తయి 10:30కి సంబంధించింది. [10]విధవరాలు యిచ్చుటను గూర్చి వివరించటానికి ఈలాటి (threw) గ్రీకు పదమే ఉపయోగించబడింది (మార్కు 12:42).

[11]అపొ. 6:1–6; యాకోబు 1:27 చూడు. [12]Four quadrants = one assarion; sixteen assarions = one denarius. [13]తర్జుమా కారులు రెండు కాసులకు పలు విధాలుగా విలువ కడతారు. నీవు నివసిస్తున్న (ప్రాంతంలోని) ఆర్థిక విలువలను బట్టి లెక్కించవచ్చు. [14]ప్రతి దినం అంతంలో పనివానికి కూలి యివ్వాలని ధర్మశాస్త్రమంది. [15]మార్కు 3:13; 6:7; 8:1, 34; 10:42 తన శిష్యులను తన వద్దకు పిలుచుటను గుర్తిస్తాయి. [16]“వారందరికంటె ఎక్కువ వేసెనని” లూకా 21:3ను Living Bible తర్జుమా చేసింది. [17]Paul Lee Tan, *Encyclopedia of 7,700 Illustrations: Signs of the Times* (Rockville, Md.: Assurance Publishers, 1979), 1156. [18]James Burton Coffman, *Commentary on Mark* (Abilene, Tex.: ACU Press, 1975), 240-41. [19]ఈ విషయాన్ని చర్చించడానికి మంచి తీర్మానాన్ని ఉపయోగించాలని దేవుడు కోరుతున్నాడు. [20]అవసరతను బట్టి ఈ ఆలోచనను విస్తరించి చెప్పు.

[21]Paul P. Fryhling, *Prelude to the Cross and Other Sermons* (Grand Rapids, Mich.: Baker Book House, 1965), 132. [22]దీనిని చేయమని నేను నీకు చెప్పుట లేదు. మరొకరు చేసిన దానిని చెప్పి ఈ

విషయాన్ని వివరించవచ్చు. [23]నీ శ్రోతలకు అర్థమయ్యే ఉదాహరణను ఉపయోగించు. [24]చరిత్రకారుల ప్రకారం అమెరికాలో అనేకులు తమ కుటుంబాలను మొదటిగా ఎంచినందున వారికొరకు చనిపోయారని అంటారు. [25]తనతో ఉన్న సైనికులను కాపాడటానికి గ్రెనెడ్ పై బడిన సైనికుని ఉదాహరణను ఉదహరించు. [26]Fryhling, 131. [27]Judson W. Van DeVenter, "All to Jesus I Surrender," *Songs of Faith and Praise,* comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994). [28]క్రైస్తవులు కానివారికి క్రైస్తవులయ్యేదెలా (మార్కు 16:15, 16; అపో. 2:38; గలతీ. 3:26, 27) మరియు తప్పిపోయిన క్రైస్తవులకు యేలాగు ప్రభువు వద్దకు తిరిగి రావలయునో (అపో. 8:22; యాకోబు 5:16) చెప్పు.

## క్రీస్తు సిలువకు ముందు చివరి దినాలు

ఆయన మరణానికి ముందు చివరి దినాలను గూర్చి మనం చదువుతుండగా, యూదులు కాలాన్ని కొలిచే పద్ధతిని గ్రహించడం సహాయకరంగా ఉంటుంది. అస్తమయం నుండి అస్తమయం వరకు యూదులు దినాన్ని కొలుస్తూ ఉండేవారు. ప్రతి నూతన దినం సాయంకాలమున 6 గంటలప్పుడు ఆరంభమౌతుంది.

పస్కా భోజనాన్ని ఆచరించడానికి గాను మేడగదిలో క్రీస్తును ఆయన శిష్యులును కూడినప్పుడు గురువారం అంతమై శుక్రవారం ప్రారంభమయ్యింది. దాన్ని వెంబడించిన సంఘటనలు మనకు తెలిసినవే. యేసు తన శిష్యుల పాదాలు కడిగారు, అప్పగించబడడం గూర్చి, శ్రమలను గూర్చి తెలిపారు, ప్రభువు రాత్రి భోజనాన్ని స్థాపించారు. ఆ రాత్రి కాలంలో ప్రభువు అప్పగించబడ్డారు, పలువిధాల తీర్పులు తీర్చబడ్డారు. ఆయన పగటి పూట (9 a.m. నుండి 3 p.m. వరకు) సిలువ వేయబడ్డారు. త్వరలోనే సమాధిచేయబడ్డారు. "ఆయన మరణానికి సూర్యాస్తమయానికి మధ్య కేవలం రెండు మూడు గంటలు మాత్రమే మిగిలి పోయాయి (సబ్బాతు దినారంభం)."[1]

---

[1]David W. Wead, "Joseph of Arimathea," *International Standard Bible Encyclopedia,* gen. ed. James Orr (Grand Rapids, Mich.: Wm B. Eerdmans Publishing Co., 1939), 2:1132.